నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1

మహబూబ్‌నగర్

మంగళవారం | మార్చి 26, 2024 | www.navatelangana.com

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హాజరు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని షాలీమార్ ఫంక్షన్ హాల్ లో ఎం ఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సీడబ్ల్యు సీ ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు హాదీ, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఫయాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్ పి వెంకటేష్, జాకీర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, జాబేరిబిన్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1వ శ్రీ రంగుండ్ల సేవాసాదు, శ్రీ రాంజీ బావోజి, మహంకాళి బ్రహోత్సవాల

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో శ్రీ రంగుండ్ల సేవాసాదు, శ్రీ రాంజీ బావోజి, మహంకాళి అమ్మవారి మరియు వీర హనుమాన్ బ్రహోత్సవాలకు స్వస్తి శ్రీ శోభక్రుత్ నామ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించనున్నట్లు కొర్ర తండా గ్రామ ప్రజలు తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరు కావా లని కొర్ర తండా గ్రామ ప్రజలు ఆహ్వాన పత్రికను అందజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్యా నాయక్, కిషన్ నాయక్, తావుర్య నాయక్, యువ సేన నాయకులు హాతిరామ్, రమేష్,లక్ష్మణ్, పెద్ద తార్య, చిన్న తార్య,పాండు, సక్రు,పెంట్య తదితరులు పాల్గొన్నారు.



హోలీ ఆటలో తారతమ్యం లేదు

- అధికారితో ఆడుతున్న ప్రజాప్రతినిధులు



నవ తెలంగాణ- బాలానగర్

హోలీ ఆటలో తారతమ్యం లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, ఎస్ఐ అన్నారు. బాలానగర్ మండలం మండల కేంద్రంలో సోమవారం స్థానిక పోలీస్ సిబ్బందితో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ హోలీ సంబరాలు నిర్వహించారు. బలవంతంగా హోలీ ఆడరాదని ఎస్ఐ సూచించారు. హోలీ సందర్భంగా బాటసారులను ప్రజలు వాహనాలను ఆపి నిలుపుదోపిడి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఆయన వెంట వెంకట్ నాయక్ తో పాటు పలువురు ఉన్నారు.

జేఏసీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులుగా గద్వాలరామలింగం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడుగా గద్వాల రామలింగాన్ని నియమించారు. సోమవారం తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవన్న నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ నేను మాదిగల సమగ్ర అభివృద్ధి కొరకు మరియు తెలంగాణ రాష్ట్రంలో మాదిగ 12శాతం రిజర్వేషన్ పని చేస్తానని చెప్పారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు డాక్టర్ పిడమర్తి రవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్ట యాదయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డ మీది గోపాలకృష్ణ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ మాదిగ జేఏసీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు దేవరకొండ నరేష్ మాదిగ ,జేఏసీ జిల్లా నాయకులు గోరింటా దినేష్ ,భూపతి వెంకట్ రాములు, కొత్తపల్లి కృష్ణకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

పిండర్తి రవికి ఎమ్మెల్యే, ఎంపీ సీటు కేటాయించాలి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు వరంగల్ పార్లమెంటు , సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని పిడమర్తి రవికి కేటాయించాలని మహబూబ్ నగర్ మాదిగ జేఏసీ జిల్లా కమిటీ తరపునుంచి డిమాండ్ చేశారు. సోమవారం రైల్వే స్టేషన్ ఏరియా ఎస్సీ కమిటీ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీది గోపాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మరియు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు విద్యార్థి దశ నుండి నేటివరకు పేదల పక్షాన నిలబడి పోరాడిన నేత పిడమర్తి రవి అని అన్నారు. అంతే కాకుండ ఆపద వస్తే నేనున్న అని ధైర్యం చెప్పే మాదిగ ముద్దు బిడ్డ పిడమర్తి రవికి ఇస్తే అన్ని వర్గాల వారికి అండగా ఉంటారన్నారు.గత ప్రభుత్వాలు మాదిగలకు అండగా ఉంటామని చెప్పి మాదిగలను మోసం చేశారని దలితున్ని ముఖ్య మంత్రినీ చేస్తాననీ కుటుంబ పాలన కొనసాగించారు వారిని వ్యతిరేకించి పేదలకు అండగా అన్ని వర్గాలకు సమాన న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాదిగ ముద్దు బిడ్డ అయిన డా " పిడమర్తి రవికి కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని ఇచ్చి మాదిగల పక్షాన నిలబడాలని గడ్డమీద గోపాలకృష్ణ మాదిగ కాంగ్రెస్ పార్టీ నీ కోరారు. మాదిగలకు సముచిత స్థానాలు కాకుండా వెనుకాల నిలబడి జెండాలు మోపిస్తున్నారు నాయకులకు జిందాబాద్‌లు కొట్టించు కుంటున్నారు. తప్ప రాజకీయాలలో అంతగా ఎ దగకుండా దొరల రాజ్యం, నియంత పాలన, కొనసాగిస్తే వారికి వ్యతిరేకంగా వారికి వ్యతరేకంగా మాట్లాడిన మేధవి విద్యార్థి నేత ఉస్మానియా గడ్డపై నుండి మాట్లాడిన దళిత బిడ్డ పిడమర్తి రవి అని మెట్ట యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్, మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల రామలింగం మాదిగ, జేఏసీ జిల్లా నాయకులు గరుడ దినేష్ ,భూపతి ,వెంకట రాములు ,కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్ఎస్‌యూఐ కమిటీలో పలువురికి చోటు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ కమిటీలో పలువురికి చోటు దక్కింది.ఈ మేరకు రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ నియామకం పత్రం జారీ చేశారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్ఎస్ యూఐ ఉపాధ్యక్షులుగా హరీష్ యాదవ్, షెహబాజ్ ఖురేషి, ప్రధాన కార్యదర్శులుగా సందీప్ యాదవ్, మహ్మద్ కబీర్, కేశవులు, కార్యదర్శులుగా సోహైల్, షోయబ్, సాయి, దినేష్ కుమార్, అనిల్ రెడ్డిలను నియమించారు. అసెంబ్లీ ఎన్ఎస్‌యూఐ కమిటీలో పదవులు పొందిన వారిని జిల్లా ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ అభినందించారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్ఎస్ యూఐ విభాగాన్ని మరింతగా పటిష్ఠం చేయాలని కోరారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

పార్లమెంటు పోరుకు రెఢీ

- తలపడుతున్న జాతీయ నాయకులు
- గతంలో మాజీ సీఎం కేసీఆర్ ఇక్కడి నుండే పోటీ
- షెడ్యూల్ వెలువడి తర్వాత మారుతున్న రాజకీయాలు
- బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ జితెందర్‌రెడ్డి
- మాజీ బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బాదమి శివకుమార్
- ఉక్కిరి బిక్కిరవుతున్న బీజేపీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జాతీయ పార్టీ కాంగ్రెస్ నుంచి సీడబ్ల్యూసీ మెంబరు చల్లా వంశీచంద్‌రెడ్డి బరిలో నిలిచారు. 2019లోనూ... పోటీ చేసి ఓడిపోయారు. వంశీచంద్‌రెడ్డి కల్వకుర్తి నుంచి 2014లో ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి టికెట్ ఆశించినా... ఇటీవలనే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి అవకాశం ఇచ్చి త్యాగం చేశారు. అందుకే అదిష్టానం మహబూబ్‌నగర్ పార్లమెంటుకు బరిలో నిలిపింది. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులుగా ఉన్న డీకే అరుణనకు అవకాశమిచ్చారు. గతంలో రాష్ట్ర మంత్రిగా కూడా ఈమే పనిచేశారు. బీజేపీకి సాంప్ర దాయ ఓట్లు తప్ప పెద్దగా ఓట్లు బదిలీ కావని తెలుస్తోంది. 10 రోజుల క్రితం జిల్లాకు వచ్చిన ప్రధాని మోడి చేసిన ప్రసంగం చప్పగా సాగింది. ఉమ్మడి జిల్లాకు ఏ ఒక్క హామీ ఇవ్వలేదు. దీంతో క్యాడర్‌లోనే చోటు చేసుకొన్నది. బీఆర్ఎస్ పరిస్థితి మరీ దారుణంగా మారింది. బీజేపీ నుంచి టికెట్ ఆశించిన జితెందర్‌రెడ్డికి అవ కాశం రాక పోవడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. మరో ముఖ్య నాయకుడు ఉమ్మడి జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు బాదిమి శివకుమార్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ముఖ్యంగా జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు బీఆర్ఎస్‌ను వీడారు. వరుస దెబ్బలతో అతలాకుతలం అవుతున్న బీఆర్ఎస్ ప్రజలకు ఎటువంటి హామీ ఇవ్వని బీజేపీలను ఈసారి ఓడించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.





సంచలన రాజకీయాలకు పెట్టింది పేరు పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడి నుంచి 2009లో మాజీ సిఎం కేసీఆర్ పోటీ చేసి గెలుపొందారు. హేమా హేమీలు బరిల దిగి జాతీయ రాజకీయాలలో క్రియాశీలకంగా పనిచేశారు. ఈసారి రెండు జాతీయ పార్టీలకు చెందిన నాయకులు పోటీ పడుతుండటంతో పాలమూరు పార్లమెంటు పోరు బిగ్ ఫైట్‌గా మారింది. 2019లో జరిగిన ఎన్నికలో పోటీ పడిన వారే ఈసారి బరిలో నిలవడం విశేషం. అయితే బీఆర్ఎస్ నుంచి ఒక్కొక్కరు పార్టీని వీడుతుండటంతో ఆపార్టీ మూడో స్థానానికి పడిపోయే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

మహిళల ఓట్లే కీలకం

మహబూబ్‌నగర్ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లలో పురుషులతో పోల్చితే మహిళలే అధికంగా ఉన్నారు. మహబూబ్‌నగర్ శాసన సభ నియోజక వర్గంలో పురుషులు 1,28,268 మంది కాగా స్త్రీలు 1,30,377 మంది ఉన్నారు. మొత్తం 2,58,658 మంది ఓటర్లు ఉన్నారు. జడ్చర్లలో పురుషులు 1,11,345 మంది స్త్రీలు 1,11,863 మంది మొత్తం 2,23,222 మంది ఓటర్లు ఉన్నారు. దేవరకద్రలో 1,18,372 మంది పురుషులు ఉండగా స్త్రీలు 1,20,705 మంది కాగా మొత్తం 2,39,077 మంది ఉన్నారు. నారాయణపేటలో 1,16,261 మంది పురుషులు 1,19,254 మంది స్త్రీలు మొత్తం 2,35,517 మంది ఉన్నారు. మక్తల్‌లో 1,19,237 మంది పురుషులు కాగా 1,23,863 స్త్రీలు మొత్తం 2,43,338 మంది ఉన్నారు. కొడంగల్‌లో పురుషులు 1,19,237 మంది స్త్రీలు 1,23,020 కాగా మొత్తం 2,43,338 మంది ఉన్నారు. షాద్‌నగర్‌లో 1,19,114 మంది పురుషులు కాగా స్త్రీలు 1,19,211 మంది మొత్తం 2,38,338 మంది ఉన్నారు.ఓటర్లలో మొత్తం పరిశీలిస్తే... మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. జతీయ పార్టీలు బీఆర్ఎస్ మూడు మహిళా ఓట్ల చుట్టే తమ హామీలను గుప్పిస్తున్నారు. వీరు ఎవరికి జై కొడితే వారే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని చేప్పావచ్చును.

రైతుకు ఎంత కష్టమో



నవతెలంగాణ - హన్వాడ

వరి రైతుకు కన్నీరే మిగిలింది రాత్రి పగలు కష్టపడి వరి పంట సాగు చేస్తే చివరికి రైతుకు కన్నీళ్లు మిగిలే పరిస్థితి నెలకొంది మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామానికి చెందిన అక్కపల్లి మోహన్ ఎకరా 20 గుంటలు వరి పంట సాగు చేశాడు తన పొలంలో వేసిన బోరు భూగర్భ జలం అడుగంటి పోయింది పంట చేతి వచ్చే దశలో బోరు ఎండిపోయింది రైతు ఏం చేయాలో అర్థం కాక పంటను రక్షించుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాడు వరి పంట సాగు చేయడానికి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టాడు కానీ పంట చివరి దశలో బోరు ఎండిపోవడంతో రైతు ఆందోళన చెందుతున్నాడు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలంటే పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతున్నాయి ఒక ట్యాంకర్ కు 500 రూపాయలతో పంటకు నిరంధిస్తున్నాడు ఇప్పటికే 11 ట్యాంకర్ల ద్వారా నీరును పంటకు అందిస్తే అర ఎకరా భూమి తడిసింది 5500 రూపాయలు ఖర్చయినాయి ఒక తడి పంటకు అందాలంటే సుమారు 15 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి వరి పంటను రక్షించుకునేందుకు రైతు పడుతున్న వేదన అంతా ఇంత కాదు పంట చివరి దశలో బోరుబావిలో నీరు పోవడం వల్ల కనీసం పెట్టుబడిన మిగులుతుంది అని రైతులు కష్టపడుతున్నారు.

మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల్లో ఓడించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం రిజర్వేషన్లు రద్దు చేయడం ఖాయమని, లోక్ సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించడం ద్వారా రాజ్యాంగం రిజర్వేషన్లను కాపాడుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు పిలుపు ఇచ్చారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో 74 ఏళ్ల భారత రాజ్యాంగం- ఎదురవుతున్న సవాల్ అనే అంశంపై జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కేవీపీఎస్ మండల అధ్యక్షులు బాల రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతు కులాల మధ్య కుంపటి రాజేసి మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. మతోన్మాదాన్ని అడ్డుకొని రాజ్యాంగాన్ని రక్షించుకోవా లన్నారు. భారతదేశ ప్రజలకు గుండెకాయ లాంటి భారత రాజ్యాంగం పనికిరాదని మనుస్మృతి తమకు ప్రాచీన భారత రాజ్యాంగమని ఆర్ఎస్ఎస్ బహిరంగంగా ప్రకటించిందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ దళితుల కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదన్నారు. పైగా బీజేపీ పాలనలో దళితులపై 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. దేశం సరిహద్దు వివాదాలు రెచ్చగొట్టడం, దేశంలోపల మత విద్వేషాలను ఉద్రిక్తతలను సృష్టించడం గ్రామ సీమల్లో కుల ఘర్షణలను సృష్టించడం ద్వారా బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడు తుందని విమరి ్శంచారు దేశ అభివృద్ధి కుంటుపడుతుందని జిడిపి తగ్గుతుందని నిరుద్యోగం పెరుగుతుందని దారిద్ర రేఖకు దిగువలో ఉన్న వాళ్ళ సంఖ్య పెరుగుతుందన్నారు తాము మెజారిటీ హిందువుల ప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న ఆర్ఎస్ ఎస్, బీజేపీ ఎందుకు దళితులను వేల సంవత్సరాలుగా ఊరి బయట ఉంచిందో చెప్పా లన్నారు. కుల వ్యవస్థను చాతుర్వర్ణ వ్యవస్థను సామాజిక అసమానతలను ఆర్ఎస్ఎస్, బీజేపీ పెంచి పోషిస్తుందన్నారు కొద్దిమంది ప్రయోజనాల కోసం అనేకమందిని అవమానించటం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ, 10 ఏళ్ల 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని కనీసం రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి 750 మంది రైతులను పొట్టను పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 29 కార్మిక చట్టాలను ఒక్క కలం పోటుతో రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడలు తెచ్చిందన్నారు. దేశంలో బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం పరిహాసం చేయ బడు తుందన్నారు ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టిందన్నారు దేశం గర్వించదగ్గ మేధావులను పొట్టన పెట్టుకుందన్నారు. ప్రశ్నించే గొంతుకులను చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని జైల్లో నిర్బంధిస్తుందన్నారు. మోడీ ప్రభు త్వం మరోసారి వస్తే రాజ్యాంగ మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం సెక్యులరిజం, సామాజిక న్యాయం ఫెడలిజం ధ్వంసం చేస్తుందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎన్ కురుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు, అడ్డాకుల మండల మండల కార్యదర్శి ప్రసాద్, మండల నాయకులు, ఎం కాశీం ఎం మనోహర్, మచ్చని, ప్రశాంత్, రామాం జనేయులు, నడిమింటి శివకుమార్, నరేష్, శేఖర్, జీవ పాల్గొన్నారు.



సంపూర్ణ హృదయంతో దేవుని సేవించాలి

- పాస్టర్లను సన్మానించడం అభినందనీయం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేవుని మాటలను ధ్యానిస్తూ, సంపూర్ణ హృదయంతో ఆయనను సేవించే వారిగా ఉండాలని పాస్టర్లు సంతోష్ బాబు, డేవిడ్ దామోదర్, జాకబ్, డేవిడ్, సీలం శెట్టి అన్నారు. జిల్లా కేంద్రంలోని వీవీ కన్వెన్షన్ హాల్లో సోమవారం రక్షణ దుర్గం, జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో పరిశుద్ధుల పండుగ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు ప్రసంగిస్తూ దేవుని పట్ల మన భారాన్ని మోపి రాణించినట్లయితే మనం ఎదుర్కొనే ప్రతి సమస్యలన్నింటిని సులువుగా తొలగించే గొప్పదేవుడన్నారు. మనం సంతోషంగా ఉండాలంటే దేవుని అనుగ్రహించిన జీవ వాక్యాన్ని సంపూర్ణ హృదయంతో స్వీకరించాలన్నారు. యేసుక్రీస్తూ ఈ లోకానికి వచ్చి తన రక్తాన్ని చిందించి పాపవిమోచనను, అనుగ్రహించాడన్నారు. మన కోసం తన రక్తాన్ని చిందించిన యేసయ్యకు సాక్షిగా మనం రాణించేందుకు కృషి చేయాలన్నారు. యేసు క్రీస్తూ ప్రభువు ఈ లోకంలో ఉన్నప్పుడూ తను ఏ విధంగా తన శిష్యుల పాదాలు కడిగి వారిని గౌరవించారని, అదే విధంగా మనం కూడా మన తోటి సహోదరులను, విశ్వాసులను సన్మానించాలన్నారు. అనంతరం దాసరి సోదరులు దైవ సేవకుల పాదాలను కడిగి వారిని ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గడ్డపాటి విజయరాజు, పాస్టర్లు రాజు, పరంజ్యోతి, సువార్తరాజు, దాసరి సుందర్, దాసరి శామ్యూల్, డీఆర్ఎవీ ప్రసాద్ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 100మందికిపైగా పాస్టర్లు పాల్గొన్నారు.

అందని ద్రాక్ష ' మామిడిపండు '

- నీరు లేక రాలుతున్న మామిడి పిందెలు
- అయోమయంలో రైతన్నలు



నవతెలంగాణ- బాలానగర్

ఈ సంవత్సరం వర్షాలు లేనందున భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పూత లేదు. ఖాతా లేదు. మామిడి చెట్లకు అందరిని ద్రాక్షగా సాగేటట్లు కనిపిస్తుందని రైతన్నలు అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో నీరు సరిపోకపోవడంతో ఉన్న ఒక పిందె కూడా ఎండకు రాలిపోతుందని రైతులు దిగాలు చెందుతున్నారు. మామిడిపూత సమయంలో చిగురాకుల రావడం గమనార్థం. శివరాగులు రావడంతో పూత పిందె రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం వర్షాలు పుష్కలంగా ఉన్నందున మామిడికాయల దిగుమతి ఎక్కువగా ఉండేది .ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీరు లేకపోవడంతో మామిడి,వరి, మొక్కజొన్న ,కూరగాయల పంటలు ఎండిపోతున్నాయని రైతులు తెలిపారు. గత వారం రోజుల నుంచి నాలుగు రోజులపాటు వర్షాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం చెప్పినప్పటికీ మేఘాలు కమ్ముకుంటున్నాయి కానీ చుక్కనీరు రాలేదు. నీరు రాకపోవడంతో గత్యంతరం లేక వదులుకుంటున్న రైతన్నలు భూగర్భ జలాలు అడగండి పోయాయి. అంతేకాదు బోరు బావులు తోవటంతో ఎనిమిది వందల ఫీట్లు వేసిన నీరు రాలేదు.దీంతో రైతన్నలు ఇక గత్యంతరం లేక పంటలను వదిలేస్తున్నట్లు సమాచారం.

రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్నాం

వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి

బోరుబావులలో గ్రౌండ్ వాటర్ తగ్గిపోవడంతో బోరుబావులు వేసుకోరాదని గతంలో నుంచే రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్నాం.ఈ సంవత్సరం కాకపోయినా వచ్చే సంవత్సరమైనా వర్షాలు పడవచ్చు రైతులు దిగాలు పడవద్దు.

అనంతరాములుకు నివాళి

• నివాళులు అర్పించిన అజ్జకోలు సీపీఐ(ఎం)



మదనాపురం :గ్రామ ప్రజలతో మమేకమైన అనంతరాములు ఎంతో మంది ప్రజల గుండెలో అభిమానాన్ని పొందిన గొప్ప నాయకులు అని మండల సీపీఐ(ఎం) నాయకులు కొనియాడారు. మండలంలోని అజ్జకొలు గ్రామానికి చెందిన అనంతరాములు మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద కుటుంబ సభ్యుల తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) మండల కార్య దర్శి వెంకట్రాములు మాట్లా డుతూ పార్టీలో కీలకంగా పని చేసి ఎంద రికో చైతన్య స్ఫూర్తి నిచ్చిన ఆయన ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజలకు అం డగా నిలిచా రన్నారు. గ్రామంలో అందరిని కలుపుకొని పేదల అబివృద్ధికి అదికారులు, నాయకుల సహకారంతో శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ఆయన స్ఫూర్తిని వదలకుండా ఆశయాల సాధనకు పాటు పడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతరాములు సతీమణి శారద,కుమారుడు క్రాంతి,నాయకులు కొట కొండ చెన్నయ్య, బడికిని విష్ణు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన చెరుకు కోతలు

• చెరుకు రైతుసంఘ అధ్యక్షులు రాజన్న



ఆత్మకూరు : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని రైతులు పండించిన చెరుకు కోతలు పూర్తయినట్లు జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 24 సంవత్సరానికి దాదాపు 2.98 లక్షల టన్నుల చేరుకును పండించినట్లు ,ఇట్టి చెరుకు 8000 ఎకరాలలో పండించిన రైతులు పండించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి కోతలకు పూర్తి చేయుటకు సహకరించిన యాజమాన్యానికి, ఫీల్డ్ మెన్ లకు , లేబర్ బంటాలకు, కోతల మిషన్ల యజమానులకు, జిల్లా కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి



ఆత్మకూరు :ఆత్మకూరు పట్టణంలోని మేము వడ్డెర బస్తీకి చెందిన వారం , రోజు రెక్కాడితేగాని డొక్కాడని పేదవారం. ఈ సంవత్సరం ఒక బస్తా బియ్యం కొంటే 6000 వరకు ఉంది. మాకు చెరువు కట్ట క్రింద కొర్లకుంట దగ్గర మా కులానికి సంబంధించిన వారికి 40 ఎకరాల వరకు భూమిని సాగు చేసాం. మాతో పాటు పట్టనానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీలు వారి సొంత పొలాల్లో కూడా పంట చేసుకున్నారు . ఇందుకుగాను మేము స్థానిక తాసిల్దారు పెబ్బేరు ఇరిగేషన్ అధికారులను కలిసి నీటి కొరతపై వినతి పత్రం సమర్పించారు. వారి తరపున ఏఈ వారు వచ్చి మా పొలాలను నారుమడులను చూసి నివేదిక ఇచ్చిన తర్వాత మాకు నీరు వదలటకు అంగీకరించారని వారు మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మూడు తూములలో మేము ఒక్క తూము మాత్రమే వాడుతున్నాము, చివరి తూముకు నీరు అందకపోవడం వలన మోటర్లు ఉపయోగిస్తున్నాము, ఎన్నో ఏళ్లుగా బీడుగా ఉన్న మా పొలాలు ఇప్పుడు సాగు చేస్తుంటే మాపై కొందరు అక్కసు పూచుతున్నారు. కావున ఇది గమనించాలని వారు పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



వీపనగండ్ల: ప్రమాదవశాత్తు వరిగడ్డి, వేరుశనగ పోట్టు వాములు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని నాగర్ల బండ తాండ సమీపంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాత్లావత్ స కూర్ కుమారుడు అయిన రాత్లావత్ ప్రకాష్ జీవనోపాధి కోసం 30 గొర్రె పిల్లలు నాలుగు పశువులు వేపుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు వాటి మేత కోసం రెండు ట్రాక్టర్ల వరిగడ్డి, రెండు ట్రాక్టర్ల వేరుశనగ పొట్టు కొనుగోలు చేసి గ్రామ సమీపంలో వామి వేసుకోవడం జరిగింది. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా వాములు దగ్ధం కావడం జరిగింది దీంతో పశువులకు గొర్రె పిల్లలకు మేత కరువు అయిందని బాధితుడు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 50 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నాడు. బాధిత రైతును ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

ప్రైవేటు పాఠశాలలు సెలవులు పాటించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ సూచించిన సెలవులను పాటించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ సోమవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో ప్రత్యేక తరగతుల పేరుతో పాఠశాల నిర్వహించడం జరిగిందని , భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన నాయకులు

మదనాపురం : మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డిని చిన్న చింతకుంట మండలంలోని వారి స్వగృహంలో మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్ అధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. స్వర్ణ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే కృష్ణ,సాయిబాబా,తిరుపతి రెడ్డి,శ్రీదర్ రెడ్డి, విమల్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీసుల తనిఖీలో.. పట్టుబడ్డ నగదు



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణ శివారులో సోమవారం నిర్వహించిన ఆత్మ కూరు పోలీసు సిబ్బంది తనిఖీల్లో బొలెరో %ం 38 ు%1662 వాహనంలో వస్తు న్నటువంటి దామ రగిద్ద మండలం కి చెందిన ఇద్దరు వ్యక్తులతో రూ.4,55, 000 వేలు ఉన్నట్లు గుర్తిం చారు. వీరు వివిధ వ్యాపా రాలు చేసి వాటి డబ్బులతో వస్తున్నట్లు పేర్కొన్నా రు. ఇట్టి వాటిపై రసీదులు చూ యించి తిరిగి ఇస్తామని పోలీసులు పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకు మార్, ఎస్సై నరేందర్, పోలీసు సిబ్బందితో పాటు తదిత రులు పాల్గొన్నారు.

తగ్గుతున్న నీటిమట్టాలు ......!

ప్రజలకు తప్పని తిప్పలు....!



నవతెలంగాణ - ఆత్మకూరు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నేటి భాండాగారంగా పేరుగాంచిన జూరాల ప్రాజెక్టు నందు రోజురోజుకీ నీటి మట్టం తగ్గుతూ ఉన్నది. గత వర్షాకాలం నందు సరైన వర్షాలు లేకపోవడంతో నీటి నిల్వ అంత ఉంది దీంతో ఖరీఫ్ పంటలు రైతులకు సాగునీరు వదలడంతో రబీ పంటలకు నీటి కొరత వచ్చే అవకాశం ఉన్నందున సెలవు ప్రకటించడం జరిగింది .అయినా బోరు సమీప ప్రాంతాల్లో ఆశతో రైతులు వేసుకోవడం జరిగింది. పంటలు వేసుకోన్న వారికి కష్టాలు తప్పడం లేదు. జూరాల ప్రాజెక్టు నందు మొత్తం టీఎంసీలు 9.57 గాను ఆదివారం నాటికి 3.3 14 3.46 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది దీనిలో దాదాపు రెండు టీఎంసీలు పూడిక ఉన్నట్లు అంచనా దీన్ని బట్టి చూస్తే కేవలం ఒక టీఎంసీ మీరు మాత్రమే ఉన్నట్లు దీంతో నిట్టేసిన నీ 20 గ్రామాలకు గద్వాల వైపు గ్రామాలకు అందించడం కష్టమే. అయితే ముఖ్యంగా జూరాల ప్రాజెక్టు సమీపంలో గల సత్యసాయి నీటి సరఫరా పథకం దీనిని ప్రభుత్వం ప్రస్తుతం మిషన్ భగీరథలో కలపడం జరిగింది .ఈ సత్యసాయి నీటి సరఫరా పథకం ద్వారా దాదాపు 20 గ్రామాలకు నీటి సరఫరా అవుతాయి, అయితే ఇక్కడ గత ఏళ్ల నుంచి ఈ సమస్య కొనసాగుతున్నది . ఎన్నోసార్లు అధికారులకు జిల్లా ఉన్నత అధికారులకు తెలియజేసిన కేవలం సమయానికి సరి చేస్తారు.. తిరిగి యధావిధిగా గ్రామాల ప్రజలు తాగునీటికి తిప్పలు తప్పడం లేదు. జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో నిర్వహిస్తున్న సత్యసాయి వీటి సరఫరా పథకం ఎక్కువ గ్రామాలకు నేటి సరఫరా ఉండడంతో అదే విధంగా ఇక్కడ ఏర్పాటు చేసిన మోటర్ నిరంతరం నడిస్తే గానీ అన్ని గ్రామాలకు నీళ్ల వెళ్లడం కష్టం. అందుకుగాను నిరంతరం మోటార్ నడవడం వల్ల ఒకే మోటర్ ఉండటం వల్ల తరచూ కాలిపోవడానికి అదేవిధంగా కరెంటు సరఫరాలలో కూడా నాణ్యమైన విద్యుత్తు లేనందువలన మోటర్లు కాలిపోతున్నట్లు తిరిగి తెచే వరకు రెండు మూడు రోజులు ఈ గ్రామాలకు నీటి సరఫరా నిలుపుదలగా కొనసాగుతున్నది. ఇది కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాప్పటికీ ఎన్నోసార్లు ఈ గ్రామాల ప్రజలు ఈ ప్రదేశంలో రెండు మోటార్లు ఏర్పాటు చేయాలని విద్యుత్తును నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేయాలని చెప్పిన సమస్యను పూర్తిగా పరిష్కరించడం లేదని ఈ గ్రామాల ప్రజలు పేర్కొం టున్నారు. ప్రస్తుతం నీటిమట్టం తగ్గడంతో గ్రామాలకు నీటి సరఫరా కష్టాలు తప్పడం లేదు. నీటిమట్టం తగ్గడంతో మోటర్ల పంప్ సెట్ లోకి నీటిలోని గవ్వలు చెత్త ఇరుక్కుపోవడంతో మోటర్లు కాలిపోతున్నట్లు తెలుస్తుంది అయితే వాటిని నీరు ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఫుట్ బాలను ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఇలాగే అయితే కొంతవరకు నీటిని సరస్వరా చేయవచ్చని పరిశీలికులు భావిస్తున్నారు. ఇటీవల గురువారం తిరిగి మోటర్లు కాలిపోవడంతో నేటి సరఫరా ఆగిపోయింది తిరిగి గత మూడు నాలుగు రోజులు గా తిరిగి ఆదివారం రోజు నీళ్ల వదిలారు, తిరిగి ఎప్పుడు బంద్ అవుతాయోనని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మాకు రాబోయే రోజులు ఇబ్బంది కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని , కరెంటు సరఫరా ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని, అదేవిధంగా ప్రభుత్వం రెండు మోటర్లు ఏర్పాటు చేయాలని, 12 గంటలు ఒక మోటారు 12 గంటలు ఒక మోటరు నడిచే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే నిరంతరం నీరు సరఫరా కొనసాగే అవకాశం ఉన్నది. కావున ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.,

మోటర్లు కాలిపోవడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది

కొన్ని ఏళ్ల నుండి ఎతి సమస్యతో మేము బాధపడుతున్నాం, ప్రభుత్వం నీటి నిరంతర సరఫరాకు చర్యలు తీసుకోవాలి.'

బిరాజేందర్ రెడ్డి నందిమల్ల.

"రెండు మోటర్లు ఏర్పాటు చేయాలి"



జూరాల ప్రాజెక్ట్ దగ్గర వివిధ గ్రామాలకు పంపావు హౌస్ దగ్గర రెండు మోటర్లు ఏర్పాటు చేస్తేనే సమస్య తీరుతుంది, కావున ప్రభుత్వం రెండు మోటర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి"

కురుమూర్తి సిపిఎం నాయకులు ,నందిమల్ల

ఘనంగా హోలీ సంబురాలు





పానగల్ : పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో హెూలీ పండుగను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వీధిలో యువతీ, యువకులు, ప్రజలు హోలీ పండుగను జరుపు కున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు నృత్యాలు పాటలు ఆటలు తో గిరిజన సంప్రదాయ పద్ధతు లో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యా నాయక్ ఆ గ్రామం మాజీ సర్పంచ్ శాంతమ్మ ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు చిట్టెమ్మ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వాలు తండాలను సమగ్ర అభివృద్ధికి తీసుకుపోవాలని సూచించారు కనుమరుగవుతున్న గిరిజన సంప్రదాయాలను తీసుకురావాలని ఉద్దేశంతో ఈ హెూలీ పండుగను జరుపుకోవడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు వి సోమ్లా నాయక్ ,బాబు నాయక్. మహిళా సంఘం నాయకురాలు అనిత కిసాన్ నాయక్ రంజిత్ కుమార్ రామారావు లచ్చిరాం మాజీ ఎంపీటీసీ సభ్యులు బాలు నాయక్ హనియా నాయక్ హిమనాథ్ నాయక్ ఆనంద్ కుమార్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు :పెబ్బేరు మండలంలో హోలీని జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుంచి పురపాలక కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు హోలీ సంబు రాలను ఆనందంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆప్యాయతను చాటుకున్నారు. యువత హోలీ సంబురాల్లో మునిగితేలారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో హోలీ పండుగను ఆనంద ఉత్సవాలతో నిర్వహి ంచారు. ఆదివారం రాత్రి ఆత్మకూరు పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం దగ్గర కామదహనం చేశారు. సోమవారం వివిధ కాలనీలలో పిల్లలు ,పెద్దలు రంగులు చల్లు కొని ఆనందోత్సవాలతో రంగుల పండుగను నిర్వహించారు.

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొలు, కొన్నూర్, శంకరమ్మ పేట,దంతనూర్ ఆయా గ్రామాలలో సోమవారం ప్రజలు హోలీ పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగులతో ఒకరినొకరు చల్లుకొని పండుగను జరుపుకున్నారు. ఇళ్ళిల్లు తిరుగుతూ ముచ్చటగా చిన్నారులు,పెద్దలు హోలీ శు భాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
మంగళవారం | మార్చి 26, 2024 | www.navatelangana.com

పట్టా పగలే వెలుగుతున్న విద్యుత్ లైట్స్



నవ తెలంగాణ- వంగూరు

వంగూరు మండల కేంద్రంతో పాటు మాచినోని పల్లి సర్వారెడ్డిపల్లి గ్రామాలలో అస్తమానం ఎప్పుడు చూసినా పట్టా పగలే వెలుగుతున్న విద్యుత్ లైట్స్ అని పలువురు చర్చించుకుంటున్నారు. గ్రామాలలో సర్పంచులు ఉన్న సమయంలో పట్టించుకునేవారు, ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్స్ వచ్చిన తర్వాత ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా పట్టించుకునే నాధుడు కరువయ్యారని తెలుస్తోంది. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్టు ప్రభుత్వం సొమ్మును దుర్వినియోగం చేయటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఎంసీబీ స్విచ్లు బిగించి రాత్రి సమయాల్లో లైట్లు వేసి ఉదయం బంద్ చేస్తే గ్రామపంచాయతీలో విద్యుత్ బిల్లులు ఆదా చేయవచ్చని అంటున్నారు. మిగతా కొన్ని గ్రామపంచాయతీలలో కూడా ఇదే పరిస్థితి ఉందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు మేల్కొనాలని కోరారు.

ఎంపీ అభ్యర్థి మల్లు రవి ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన మొదటి సారిగా సోమవారం జిల్లాలో అడుగు పెడుతున్న డాక్టర్ మల్లు రవికి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లకు తిమ్మాజిపేట మండల పరిధిలోని మరికల్ ముఖద్వారం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చుతూ డప్పు మేళాలతో మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం మరికల్ తిమ్మాజిపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ప్రజలకు మీకు అండగా మేము న్నాము అంటూ అభివాదం చేస్తూ ముందుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి నాయకులు మాధవులు ఉస్మాన్ మంద రవీందర్ రెడ్డి చిలుక భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనారాయణ రవుఫ్ హర్షవర్ధన్ రెడ్డి అశోక్ గౌడ్ భాస్కర్ రెడ్డి వెంకట్ రాములు, చంద్రమౌళి యువజన కాంగ్రెస్ నాయకులు సహదేవ్ యూత్ మండలాధ్యక్షుడు వరుణ్ కుమార్ మనోహర్ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

నవతెలంగాణ కందనూలు

మంగళవారం తేదీ 26. రోజున సాయంత్రం 4.00 గంటల నుండి 5.00 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ టి దేవరాజు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా గ్రామాల ప్రయాణికులు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మీయొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. 9959 226288 ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

జెడ్పీ చైర్మన్ ను కలిసిన నాయకులు



నవతెలంగాణ- మదనాపురం

మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డిని చిన్న చింతకుంట మండలంలోని వారి స్వగృహంలో మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్ అధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.స్వర్ణ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా హర్షం వ్యక్తపరుస్తు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు వడ్డే కృష్ణ,సాయిబాబా,తిరుపతి రెడ్డి,శ్రీదర్ రెడ్డి, విమల్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో వామపక్ష విద్యార్థి అభ్యర్థులు విజయం

నవ తెలంగాణ- కందనూలు



జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో విద్యార్థి సంఘం, ఎన్నికల్లో ఏబీవీపీ పై వామపక్ష విద్యార్థి అభ్యర్థుల ఘన విజయం పట్ల ఏఐవైఎఫ్ హర్షం వ్యక్తం చేస్తుందని అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మారేడు శివశంకర్ అన్నారు, మోడీ ప్రభుత్వానికి కూడా ఇవే ఫలితాలు రావడం ఖాయమన్నారు, వామపక్ష విద్యార్థి సంఘాలు అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ప్రజాస్వామ్య పరిరక్షణకు దిక్సూచి అని తెలిపారు. అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారేడు శివశంకర్ బుజ్జ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు,

పది పరీక్ష వేళ, జిరాక్స్‌లు కుల్లా

- పరీక్ష టైం అయిపోయింది రేపటి నుండి బందు చేపిస్తాం : ఎస్సై లెనిన్
- జిరాక్స్ సెంటర్లకు ముందే లెటర్లు ఇచ్చాం.. అన్ని జిరాక్స్‌లు బందే ఉన్నాయి : ఎమ్మార్వో శ్రీకాంత్





నవతెలంగాణ - ఉప్పునుంతల

తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించుచున్నట్లు షెడ్యూల్ రిలీజ్ చేసింది తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్. షెడ్యూల్ ప్రకారం డేట్ వైజ్‌గా ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30గంటల వరకు పరీక్షలు జరగనున్నాయని పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ విద్య శాఖ అధికారులా, కలెక్టర్ ఆదేశాలు జారీ చేయగా పై ఆదేశాలను బేకతారు చేస్తూ ఉప్పునుంతల మండల కేంద్రంలో స్కూల్ సెంటర్లలో పదో తరగతి పరీక్షలు మంగళవారం కొనసాగుతుండగా మరోపక్క మండల కేంద్రంలోని మీ సేవ, జిరాక్స్ సెంటర్లు కుల్లగా తెరుచుకొని షాపులు నిర్వహిస్తూ నిబంధనలు ఏమీ లేనట్లుగా మండల కేంద్రంలోనే అన్ని షాపులు 12గంటలకు కొల్లాగా కనిపిస్తూ దర్శనం ఇచ్చాయి. ఓపెన్ చేసిన జిరాక్స్ సెంటర్లు కనిపించడంతో విద్య, పోలీసు, రెవెన్యూ సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకపోయి తెరుచుకున్న జిరాక్స్ సెంటర్లను పై అధికారులకు చరవాణిలో సంప్రదించగా వారి మాటలలో వివరాలు ఇలా ఉన్నాయి. ఈ మండల కేంద్రంలో పది పరీక్షల పకడ్బందీ చర్యలు నామమాత్రంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



ఎంఆర్ఓ, పోలీసులకు ఆదేశాలిచ్చాం..

పదో తరగతి పరీక్ష సెంటర్ల ఉన్నచోట మండలానికి ఎమ్మార్వో, పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరీక్షలు జరిగే సమయంలో ఉదయం 9:30 మధ్యాహ్నం 12:30 వరకు 144 సెక్షన్ అమలులో ఉంది ఉదయం ప్రారంభమయ్యే 9:30 కి గంట ముందే జిరాక్స్ సెంటర్లు బందు ఉండాలి మధ్యాహ్నం 12:30 తర్వాత జిరాక్స్ సెంటర్ల, మీ సేవలు తెరచుకొని నిర్వహణ కొనసాగించుకోవచ్చు.

– జిల్లా విద్యా అధికారి, గోవిందరాజులు

ప్రభుత్వాన్ని బంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

మండల కేంద్రంలో ఉన్న జిరాక్స్ షాపులో యజమాన్యం పరీక్షలు జరుగుతున్న షాపులు మాత్రం మూసి వేయడం లేదని ప్రభుత్వ విద్య అధికారి, అధికారులు జిరాక్స్ షాప్ పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు పూర్తిగా పర్యవేక్షణ కొనసాగించాలి. షాపులు ఓపెన్ చేయడం ద్వారా విద్యార్థులు చాలా నష్టపోయే అవకాశాలు ఉంటాయని వారు గుర్తు చేశారు.

– వర్థం సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

హోలీ రంగుల కేళీ

- అలరించిన హోలీ పాటలు నృత్యాలు
- చదువుతోపాటు సమాజంపై అవగాహన
- రంగురంగుల అక్షరాలతో విద్యార్థుల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి : డీఈఓ గోవిందరాజులు
- పండగలు ఐకమత్యానికి దోహదం



కొల్లాపూర్ రూరల్‌లో..

నవతెలంగాణ- కంద నూలు

చదువుతో పాటు సమాజంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల జీవితాలలో రంగుల వెలుగులు నింపి వారి సంపూర్ణ ఎదుగుదలకు ఉపాధ్యాయులు అక్షరాలతో రంగులు వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు అన్నారు. సోమవారం హోలీ పండుగ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పండిత పరిషత్ ఉపాధ్యాయులు డిఈఓ గోవిందరాజులు కు రంగులు పూస్తూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. .విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆయన హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఏ రకమైన వృత్తిలో రాణించాలన్నా ఆ వ్యక్తిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని అన్నారు. విద్యార్థులకు చదువు నేర్పించి. పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా సిద్ధం చేయడమే కాకుండా జీవితం అనే చదువును సప్త రంగులద్దుతూ నేర్పించాలని అన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రుల కంటే అధిక సమయాన్ని పాఠశాలలో ఉపాధ్యాయులతో గడుపుతారని తెలిపారు. ఉపాధ్యా యులు తమ పదవీ కాలంలో దాదాపు మూడు తరాల విద్యార్థులను వైద్యులు, ఇంజనీర్లతో పాటు అన్ని రంగాలల్లో ఉన్నతంగా తయారు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి :మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామంలో సోమవారం రంగుల రంగేళి హోలీ పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కామ దహనం అనంతరం సోమవారం ఉదయం నుంచి వాయు వరుసలు లేకుండా చిన్నారులు, పెద్దలు, యువకులు ,మహిళలు రంగులు చల్లుకొని హెూలీ పర్వదిన సంబరాలు నిర్వహించారు." హెూలీ హెూలీన రంగమౌలి చెమ్మకాయిలోలి ఏడాది కో దినముమౌళి చమ్మ కాయిలోలీ" అంటూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పాటలుపాడుతూ నృత్యాలు చేశారు. మొత్తం మీద హెూలీ సంబరాలు మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో ప్రజలు ఘనంగా హోలీ సంబరాలు చేసుకున్నారు. జరుపుకున్నారు. ఈ హెూలీ పండుగ వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని కొల్లాపూర్ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రజలు మంత్రి జూపల్లి తో ఒకరికొకరు రంగులు పూసుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నేహపూర్వక భావంతో హోలీ సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల పరిధిలో వెల్టూరు, కంసానిపల్లి, దేవదారి కుంట, మామిళ్ళపల్లి, రాయిచేడు గ్రామాలలో ప్రతి సంవత్సరం వచ్చే హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం కులమతాలకు అతీతంగా చిన్నారులు, యువకులు ప్రతిఒక్కరూ ఆనందంలో మునిగిపోయి, డప్పుల సప్పులతో, కూలాలంగా, డ్యాన్సులు చేస్తూ కేరింతలతో ఉత్సాహంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. గుద్దటి బాలరాజు. ఉప్పరి బాలరాజు, ఆర్యపల్లి కృష్ణ, నాగార్జున, అంజనేయులు, సమ్మద్ శ్రీను, పరమేష్, నరేష్, జగన్, సంతోష్, సాయి, అభి, రమేష్, సయ్యద్, శివ , సురేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : గ్రామంలో గుడ్ల నర్వ గ్రామంలో. హోలోకాల వాతావరణంలో హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు. కుల మతాలకతీతంగా అందరు ఐక్యమత్యంతో పండుగను ఎంతో వైభవంగా ఈ గ్రామ ప్రజలు చేసుకున్నారు. గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లేట్ల వెంకట్ గ్రామంలోని యువకులకు రసాయన రంగులను వాడకుండా సహజంగా వచ్చి రంగులను వాడుకోవద్దన్నారు. ఎందుకంటే ప్రకృతి వచ్చే రంగులను సహజంగా మనుషులకు ఉపయోగపడతావని రసాయనల వల్ల యువకులకు అనారోగ్యానికి దారి తీస్తా ఈ పండుగ సంవత్సరానికి ఒక్కసారి వస్తుంది దీనివల్ల వృద్ధులు యువ తమ ఆనందాన్ని పంచుకుంటూ జరుపుకునే పండుగ హెూలీ అని ఆయన తెలియజేశారు ఈ పండుగ సందర్భాన్ని యువకులు వృద్ధులు తమ జీవితాలను మైమర్చి వాళ్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తారని ఆయన తెలిపారు. ఈ పండుగ కుటుంబాలకు తన సంబంధాలను తెలియజేస్తూ వారి అనుబంధాన్ని తెలియజేస్తూ ఉంటుందని ఆయన లేట్ల వెంకట్ తెలిపారు

వంగూరు : వంగూరు మండల కేంద్రంతో పాటు 27 గ్రామ పంచాయతీలలో కులాలకు అతీతంగా యువతి యువకులు ప్రజాప్రతినిధులు వివిధ రకాల రంగులను చల్లుకొని హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హోలీ సంబరాలు నిర్వహించారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

తిమ్మాజిపేట : మండలంలో సోమవారం హెూలీ రంగులమయం అయింది తిమ్మాజిపేట మండల కేంద్రంలోని వివిధ పార్టీల నాయకులు యువకులు, స్త్రీలు ఉదయం 8 గంటల నుండి రంగులతో రోడ్లపైకి వచ్చారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. అంతేకాకుండా వీధుల గుండా తిరుగుతూ తమ స్నేహితులను కలుసుకొని రంగులు గుప్పారు మతం కులం భేదాభి ప్రాయాలు లేకుండా అన్ని మతాలవారు హెూలీలో భాగస్వాములు అయ్యారు.

కందనూలు : పండగలు ఐకమత్యానికి దోహదపడతాయని నాగర్ కర్నూల్ ఎస్ పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జర్నలిస్టులతో కలిసి ఆయన హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పండుగలు మనుషులను దగ్గర చేస్తాయని ఈ యాంత్రిక జీవనంలో మనం అందరినీ కలవడానికి ప్రయత్నం చేయాలని అప్పుడే మానసిక ప్రశాంతత ఐక్యత బలపడుతుందని ఎస్ పి అన్నారు. జర్నలిస్టులతో పాటు పోలీసు కుటుంబ సభ్యులతో ఎస్పీ హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. హెూలీ సంబరాలలో సీనియర్ జర్నలిస్టు అబ్దుల్లా ఖాన్, చంద్రశేఖర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఖానాపురం ప్రదీప్, రాజేష్ గౌడ్, బాల స్వామి,ఫోటో జర్నలిస్ట్ కపిలవాయి రాజు, సుధాకర్ రెడ్డి,శేఖర్,రామకిష్ణ,సైదులు, ఎండీ,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలోనీ ప్రజలందరూ రంగురంగుల హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఊరుకొండ మండలంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు, కుల మత జాతి బేదం లేకుండా హెూలీ సంబరాల్లో భాగంగా నియమ నిష్ఠలతో కాముడిని దహనం చేసి హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ హెూలీల రంగ హోలీ.. చమకేలిల హెూలీ అంటూ మహిళలు, యువకులు రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకున్నారు. కార్యక్రమంలో ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : హెూలీ పండుగ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్ అందరి తోటి కలిసి హోలీ నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ దంపతులు గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అడారు. ఈ హెూలీ పండుగ లో జిల్లా ఎడిడిఎల్ఎస్పి సిహెచ్ రామేశ్వర్, నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది దాదాపుగా 200 మంది పాల్గొన్నారు.







వంగూరులో..



ఉప్పునుంతలలో..



ఊరుకొండలో..



కందనూలులో..



తెలకపల్లిలో..



తిమ్మాజిపేటలో..

కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మాల మహానాడు శ్రీనువాసులు



ధరూర్ : ధరూర్ మండల కేంద్రానికి చెందిన సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ధరూర్ రవి గత ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యాడు. సోమవారం ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాల మహానాడు శ్రీనివాసులు, నందు, ఎంఆర్‌పీఎస్ నాయకుడు అశోక్ పరామర్శించారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిని కలసిన బీఆర్ఎస్ మండల నాయకులు



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం నాగర్ కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ధరూర్ మండలం అధ్యక్షుడు డీ ఆర్ విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పీ సుదర్శన్ రెడ్డి , సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్ , రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాగునీటికీ కటకట



- పట్టించుకోని అధికారులు, పాలకులు
- ఇబ్బందుల్లో ప్రజలు
- నీటి ఎద్దడినివారించాలని ప్రజల వేడుకోలు



క్రిష్ణా : మండల వ్యాప్తంగా తాగునీటికి కటకట నెలకొంది. ఓ వైపు వేసవి ఎండలు తీవ్రమవుతుండగా మరో వైపు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. మండలంలో కొన్ని గ్రామాలకు మాత్రమే మిషన్ భగీరథ నీటి సరఫరా అయితుండేది కానీ ఇప్పుడు ఆ నీళ్లు కూడా రావట్లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గుడెబల్లూర్‌లో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ ఇందుకు ప్రధాన కారణమని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతోందని.. వాటర్ ట్యాంక్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ నీటిని అందిస్తామని పేర్కొంటున్నారు. ప్రధానంగా గ్రామంలో బోర్ వాటరే అన్ని గ్రామాల్లో ఉపయోగిస్తుండడం కొన్ని గ్రామాలకు ఇప్పటి వరకు మిషన్ భగీరథ నీరు రాని గ్రామాలు ఉండడం గమనార్హం. దీంతో పల్లెల్లోనే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది.

పలు గ్రామాల్లో నీటి గోస..

మండలంలోని పలు గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రాక ఇటు బోర్ నీరు అందక తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఓ వైపు ఎండలు తీవ్రంగా ముదిరిపోతుండటం.. సరిగ్గా ఇదే సమయంలో మిషన్‌భగీరథ వాటర్ గ్రిడ్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీంతో ఆ గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడింది. ప్రధానంగా ఐనాపూర్ గ్రామంలో ప్రైవేటు బోర్డు నుంచి వాటర్ ట్యాంక్‌కు నీరు ఎక్కించి రెండు రోజులకు ఓ సారి నీటిని సరఫరా చేస్తున్నారు. గుడెబల్లూరులో నీరు రాక తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పలుసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీగా అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో అక్కడక్కడ బోర్ నీటిపైనే ఆధారపడాల్సిన పరిస్థితి. దీంతో వ్యవసాయ బోరుబావుల వద్ద బారులు తీరాల్సిన దుస్థితి నెలకొంది. మండల పొడవునా రెండు నదులు పారుతున్న గత ప్రభుత్వం ఇక్కడే నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు నీటిని సరఫరా చేసి ఉండాల్సింది పోయి ఎక్కడి నుండో నీళ్లను అందిస్తామని చెప్పి అది కూడా పూర్తిస్థాయిలో నీటి సరఫరా అమలుకు నోచుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా దృష్టి సారించి కృష్ణా నది నుంచే తాగు నీటి ఎద్దడిని నివారించి ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

నీటి సమస్య ఉన్నది వాస్తమే..

మండలంలో కొన్ని గ్రామాలకు తప్ప, మిగిలిన గ్రామాలకు పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ నీరు అందక పోవడం అనేది వాస్తవమే. గుడెబల్లూర్ వద్ద ఉన్న వాటర్ ట్యాంకర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వచ్చే వర్షా కాలం నుంచి అన్నిగ్రామాలకు మిషన్‌భగీరథ నీరు అందిస్తాం.

– నరేష్, మిషన్‌భగీరథ గ్రేడ్ ఈఈ

నీటి సమస్యపై పట్టించుకోవడం లేదు..



వేసవికాలం నుంచి గ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్ర స్థాయిలో ఎదుర్కొంటు న్నామని పలుమార్లు అధికా రులకు ప్రజాప్రతినిధులకు విన్నవిం చినా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. వచ్చే నెలలో గుడెబల్లూర్ జాతర మహోత్సవం ఉండ డంతో వచ్చే భక్తు లకు, గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. తాగునీటికి కోసం రోజు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

– అంబ్రెష్ , మాజీ సర్పంచ్ , గుడెబల్లూరు.



హోలీ పండుగ పూట విషాదం

నారాయణపేటటౌన్ : నారాయణపేట పట్టణంలోని గోపాల్ పేట వీధి వార్డు నెంబర్ 20లో సోమవారస్త్ర హోలీ రోజు విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే..హోలీ పండుగ సందర్భంగా గోపాల్‌పేట వీధిలో సోమవారం వీధి ప్రజలు, పిల్లలు,పెద్దలు ప్రతి సంవత్సరం మాదిరిగా అందరూ సంతోషంతో హోలీ పండుగను నిర్వహించుకుంటుండగా ఒక్కసారిగా పురాతనమైన మినీ వాటర్ ట్యాంక్ కూలింది. దీంతో అక్కడ చిన్నారులు నీటి దగ్గర ఉండగా ట్యాంకు ఒకపక్క పగిలి చిన్నారులపై పడడంతో ముగ్గురు చిన్నారులు గాయాల పాలయ్యారు. లక్ష్మీ ప్రణతి (12) అనే చిన్నారికి బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. వీరిని హుటాహుటీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా లక్ష్మీ ప్రణతి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇద్దరు చిన్నారులకు ఒకరి కాలు విరిగినట్లు సమాచారం. ఇంకొక చిన్నారికి స్వల్ప గాయాలైనట్లు వీధి ప్రజలు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఒకరిని మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ , రథంగ పాండురెడ్డి, రఘువీర్ యాదవ్, రఘురామయ్య గౌడ్ చిన్నారి మృత దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి ఓదార్చారు. హోలీ పండుగ రోజు గోపాల్ పేట వీధిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వాటర్ ట్యాంకులో సక్రమంగా ప్రతిరోజు నీటి నిల్వ లేకపోవడం వలన, అదే స్థలం దగ్గర కామ దహనం చేయటంతో ఆ వేడి వాటర్ ట్యాంకుకు తగలడంతో సోమవారం మినీ వాటర్ ట్యాంక్‌లో నీరు నింపుతుండగా బీటలు బారిన వాటర్ ట్యాంక్ ఒక్కసారిగా కూలడంతో ఈ ఘటన చోటుచేసుకుందని వీధి ప్రజలు పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పురాతనమైన మినీ వాటర్ ట్యాంకులను పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో పురాతనమైన, కాలం చెల్లిన మినీ వాటర్ ట్యాంకులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టపగలే.. వెలుగుతున్న విద్యుత్ దీపాలు

- చూసి చూడనట్లుగా విద్యుత్ అధికారులు



క్రిష్ణా : మండలంలోని పలు గ్రామాల్లో రాత్రిపూట వెలుగులు ఇవ్వాల్సిన వీధి దీపాలు పట్టపగలు వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నా విద్యుత్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ని అందించడానికి వేలకోట్ల ప్రజాధనం ఖర్చు చేస్తుంటే విద్యుత్‌ను ఆదా చేయాల్సింది పోయి విద్యుత్ అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత మండల జనరల్ బాడీ మీటింగ్‌లో స్థానిక ఎమ్మెల్యే విద్యుత్ అధికారులకు వీధి దీపాలకు సాయంత్రం 6 గంటలకు ఉదయం 6 గంటల దాకా వెలిగేటట్లు ఆటోమేటిక్ వెలిగే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే విద్యుత్ అధికారులు మాత్రం అవేమీ చేయకుండా ఉండటంతో రాత్రి పూట వెలిగి తెల్లారి ఆపుటకు ఆన్ ఆఫ్ స్విచ్ ఏర్పాటు చేస్తే విద్యుత్‌ను ఆదా చేయవచ్చని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ప్రత్యేక ఆన్ ఆఫ్ స్విచ్ లు ఏర్పాటు చేసి, విద్యుత్ వృథా అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టెట్ ఫీజు పెంపుతో పెనుభారం

- బీఎస్పీ నియోజక వర్గ ఇన్‌చార్జీ బండారి సునంద్



గట్టు : టెట్ ఫీజు పెంపుతో నిరుద్యోగులపై పెనుభారం పడుతుందని బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజక వర్గ ఇన్‌చార్జీ బండారి సునంద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ..టెట్ లో పేపర్ -1 కు రూ.1000 , పేపర్ -2 కు రూ.1000 పెంచి రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులపై భారాన్ని మోపుతుందన్నారు. నిరుద్యోగులు రెండు పేపర్లు రాయాలంటే రెండు వేలు చెల్లించాలంటే కష్టతరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రెండు పేపర్లకు పైగా డీఎస్సీకు దరఖాస్తు చేసుకోవాలంటే నిరుద్యోగులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. నిరుద్యోగులపై భారం మోపడం సరికాదని విమర్శించారు. గతంలో ఉన్న పరీక్ష రుసుములను వసూలు చేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే రాష్ట్రంలోని నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ఫీజు రుసుములను తగ్గించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుడికి నివాళి

ధరూర్ : మండలంలోని ఉప్పేరు గ్రామంలో బీఆరెస్ సీనియర్ నాయకులు ముక్తార్ అలీ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి ఆ గ్రామానికి చేరుకొని ముక్తార్ అలీ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబానికి తోడుగా ఉంటామని అధైర్య పడవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పేరు సర్వారెడ్డి, హనుమంత్ రెడ్డి, కురుమన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

మిన్నంటిన హోలీ సంబురాలు



నారాయణపేటటౌన్‌లో..

నారాయణపేటటౌన్ : సోమవారం ఎస్పీ క్యాంపు కార్యాలయ ఆవర ణలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు లతో కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అంతకుముందు ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుంచి సాయుధ పోలీసులతో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష బంగ్లాకు ఎస్పీ యోగేష్ గౌతమ్ స్వయంగా వెళ్లి కలెక్టర్‌కు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్, ఎస్పీ , పోలీస్ సిబ్బందితో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ,రంగులు చల్లుతు హోలీ సందడి చేశారు. అనంతరం జిల్లా పోలీసు లకు వారి కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపి రంగుల మాయం చేయాలని ఆకాంక్షించారు. ఈ సంబురాల్లో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ లింగయ్య, ఎస్బీ సిఐ రామ్ లాల్, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివ శంకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హోలీ శుభాకాంక్షలు ..

ఉద్యోగ , కార్మికులు, ప్రజలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ సోమవారం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగ జరుపుకోవడం జరుగు తోందని పేర్కొన్నారు. ఉద్యోగ కార్మికులు కనీస వేతనం సాధించి నప్పుడు, శ్రమ దోపిడీ ఆగిన నాడు, ఒక మనిషి పై మరో మనిషి పెత్తనం లేని రోజు నిజమైన సంతోషం విరాజిల్లుతుందని అన్నారు. నల్లోడి పై తెల్లోడు, ఒక కులం పై మరో కులం, ఒక మతం పై మరో మతం, ఆఖరకు ఇంట్లో ఉన్న స్త్రీ పై పురుషుడు సాగుతున్న ఆధిపత్యాలు ఆగే రోజులు రావాలని, ఆధిపత్యాలు లేని సమసమాజ స్థాపన జరగాలని ఆయన ఆకాంక్షించారు.

మక్తల్ : ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి రోజు హోలీని జరుపుకుంటారు. హోలీ పండుగ సంబురాలు మక్తల్ పట్టణం పరిసర గ్రామాలలో ఘనంగా జరుగాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా ఈ హోలీ సంబురాల్లో పాల్గొన్నారు.ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్నారులు సందడి చేశారు.

ఊట్కూర్ : మండల ప్రజలు హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు వేసుకొని ఘనంగా ఉత్స వాల్లో పాలుపంచుకున్నారు. పిల్లలు , పెద్దలు అని తేడా లేకుండా ఒకరిపై ఒకరూ రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు . చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుగా హోలీ పండుగ అన్న విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటూ సంబురాలు నిర్వహించుకున్నారు.

నర్వ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలంలో హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.మండల కేంద్రంతో పాటు మండలంలోని రాయికోడు,జంగం రెడ్డి పల్లి, పాతర్చెడు, లంకాల,యాంకి,పెద్ద కడుమూర్ తదితర గ్రామాల్లోని గల్లీలు రంగుల మాయంగా మారాయి. రకరకాల రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. చిన్న పిల్లలు రంగు తుపాకీలతో, పెద్దరకం సి రంజీ లతో తమ తోటి వారిపై రంగు నీళ్లను పిచికారీ చేస్తూ కేరింతలు వేశారు. స్నేహితులు శ్రేయోభిలాషులు అందరూ బృందంగా తిరుగుతూ హోలీ వేడుకల్లో పాల్గొని రంగుల్లో తడిసి ముద్దయ్యారు. గల్లీ గల్లీలో పిల్లలు ఆనందోత్సవంగా జరుపుకున్నారు.

క్రిష్ణా: మండలంలో హోలీని ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే తమ తమ కాలనీలలో చిన్నా, పెద్దఅనే భేదం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువతీయువకులు ఒకరిపై ఒకరూ రంగులు చల్లుకున్నారు. అదే విధంగా నానావేషాలు వేసి ఇంటింటికి వెళ్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు ఉదయం నుండే చిన్న చిన్న కర్రలతో జాజిరి పాటలు పాడుతూ జాజిరి ఆట ఆడారు. కాలనీలు, రోడ్లు రంగులమయమయ్యాయి. నాయకులు ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు.

గట్టు : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో హోలీ పడుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని పిల్లలు యువకులు పెద్దలు కలిసికట్టుగా కులమత బేధాలు లేకుండా హెూలీ పండుగను నిర్వహించుకున్నారు ఇంతకుముందు ఆదివారం రాత్రి గ్రామాలలోని గ్రామస్తుల పెద్దల ఆధ్వర్యంలో కామ పనులు కాల్చినారు మరుసటి రోజు అనగా సోమవారం నాడు ఘనంగా హెూలీ పండుగ జరుపుకున్నారు.

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు హోలీ పండుగను జరుపుకున్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటుచేసుకోకుండా పోలీసుఅధికారులు పర్యటించారు. కార్యక్రమంలో వెంకటన్న , శాంతమ్మ , నర్సిములు, సత్తన్న , శ్రీనివాసులు ,గోవిందు , గుడిసె గోవిందు , దేవన్న , సంజీవులు, లాజర్ , తిమ్మప్ప , మహేష్ , దర్శల్లి తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : పిల్లలు, యువకులు , మహిళలు , వృద్ధులు అన్ని వర్గాల్లోని ప్రజలకు ఆహ్లాదం కలిగించే ఉత్సవాల్లో హోలీ ఒకటి. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. ప్రజలు ఎక్కడ ఇబ్బందులు ఎదుర్కొనకుండా హోలీ ఉత్సవాలు జరుపుకోవాలని ప్రభుత్వం అధికారుల ఆదే శాలు జారీ చేయడంతో ప్రశాంతంగా ఉత్సవాలను జరుపుకున్నారు. ముఖ్య కూడళ్లలో పోలీస్ శాఖ పరివేక్షించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.



క్రిష్ణాలో..



మక్తల్‌లో..



నర్వలో..





ధరూరులో..



గట్టులో..

ఈవీఎంలను రద్దు చేయాలి

- పాలమూరు అధ్యయన వేదిక

జోగులాంబ గద్వాల : ఎన్నికల ఫలితాల పారదర్శకత కోసం అశేష దేశ ప్రజలు కోరుతున్నట్లు ఈవీఎంలకు బదులుగా సంపన్న వైజ్ఞానిక దేశాలు సైతం వాడుతున్న బ్యాలట్ బాక్స్‌లనే ఎన్నికల్లో ఉపయోగించాలనీ పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్ చేసింది. అధికార రుచిమరిగిన పాలక పార్టీలు ఈవీఎం మిషన్ల ద్వారా భారీ అవినీతికీ, నేరానికి పాల్పడి గెలుపును కైవసం చేసుకుంటున్నారనీ.. తక్షణం ఈవీఎంల వాడకాన్ని నిషేధించి బ్యాలట్ బాక్స్ విధానాన్ని కొనసాగించాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా అందోళనల్ని ఖాతర్ చేయకుండా ఎన్నికల ఏర్పాట్లు జరిగిపోతుండడం ప్రజాస్వామ్య దేశ దౌర్భాగ్యంగా చరిత్రలో నమోదు కాబోతున్నదని పాల మూరు అధ్యయన వేదిక నాయకులు ఇక్బాల్ పాషా, హనుమంతు పేర్కొ న్నారు. ప్రతి పక్షాలైనా ప్రజల నుంచి ఇంతటి భయానక ఆరోపణలూ, అనుమా నాలూ వ్యక్తమౌతున్న పారదర్శకతకు తావులేని మోసపూరిత యంత్ర విధానాలను ఆపేసి ప్రజలు కోరుకుంటున్న బ్యాలట్ బాక్స్‌ల ద్వారా మాత్రమే ఎన్నికలు జరపాలని తెగేసి చెప్పలేక పోతున్నాయి. ప్రధాన మీడియా అయితే ఢిల్లీ లోను దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా ఆందోళనలనూ.. ఓటర్ల ఆకాం క్షలనూ ప్రసారం కాకుండా తొక్కి పెట్టేస్తున్న విపత్కర సందర్భంలో మన ప్రజాస్వామ్యం ఘోషిస్తున్నది. ఎవరూ తోడు నిలిచేది..!! , ఎవరూ స్వరం కలిపేది..? అని పాలమూరు అధ్యయన వెనుక నాయకులు అన్నారు.

